

# [illegible]. ప్రసాద్

ఎంకి వచ్చెనని, విదురు తెన్నులు కాచి
దిగులుపట్టి, తిరిగి, చూసునరికి,
ఎక్కడున్నా ఎంకి, తిరిగి రావాలి.

కేదారగౌళ రాగంలో అచ్చతెలుగులో శ్రావ్యమైన కంఠం నుంచి, వళ్ళు పులకరించేలా వినిపించే యీ పాట, గురుగుర్రవి మా జీపుకారు చేసే హోరును అధిగమించి నా చెవులను తాకింది. ఒక్క క్షణం చకితుణ్ణయి చుట్టూ కలయచూశాను. ఆకాశాన్నంటే కొండలు, కొండలను అంటి మలుపులు తిరిగిపోయే తారురోడ్డు, ఓ పక్కగా పాతాళానికి పోయే లోయలూ తప్ప యింకేవీ లేవు. 'తెలుగు' అంటే ఏమిటో తెలియని, యీ నాగ ప్రాంతంలో యీ అచ్చతెలుగు పాట వినేసరికి నాకు ఆశ్చర్యం వేసింది. మా జీపు నడుస్తూనే ఉంది. నాగాప్రాంతంలో, నాగ విద్రోహుల విద్రోహ చర్యలకు కారణం వెదికే గూఢచారులా ... మొత్తమైన విషయాలు సేకరించడానికి, మేము కొంత మంది ప్రత్యేక విభాగం "కోహిమా" కు వెళుతున్నాము. అందరిలో మా తెలుగువాళ్ళు నేనొక్కణ్ణే. మా జీపు కొండదారి ననుసరించి పరుగెడుతూనే ఉంది. మేము స్పాట్‌కి వచ్చి చూసేసరికి, జీపు ఆగింది. "దిగండి" అన్నాడు డ్రైవరు. నేను ఆలోచన మాని దిగాను. గవర్నమెంటు గెస్ట్‌హౌస్‌లో బస యేర్పాటయ్యింది. ప్రయాణ బడలిక తీర్చుకుని తేరుకునేసరికల్లా సాయంకాల మయ్యింది.

సాయంకాల మయ్యిందని షికారుకు బయల్దేరాము. శరీరాన్ని పులకరించే చల్లని సువాసనలతో గాలులు వీస్తున్నాయి. అలా కొంత దూరం నడిచేసరికి నా చెవులకు మెరుటి పాటే వినిపించింది.

"దిగులుపట్టి, తిరిగి చూసునరికి ....

నా కాళ్ళకు ఆగిరి వంకెల అయ్యింది. నాతోటి వాళ్ళు నన్ను చూసి ఆగారు. నేను వాళ్ళని మాట్లాడవద్దని సౌంజ్ఞ చేశాను. అందరం ఆ పాట విన్నాం. నా నవనాడులూ కుంచించుకు పోయాయి. మధురమ్మైన ఆ పాట వెనక విడలా విషాదం, విషాదంలా వినవస్తోంది. నా కాళ్ళు ఆ పాట వైపు లాగాయి. చకచకా ఆ దిక్కుకు బయలుదేరాము. నన్ను మిగతావాళ్ళనుసరించి "ఎక్కడికి" అన్నారు. "పాట వస్తున్న చోటికి. రండి" అన్నాను నేను నడుస్తూనే. రోడ్డు దిగి, లోయలోకి దిగడం ప్రారంభించాము. రెల్లు పొదలు ఆసరాగా పట్టుకుని భయంకరమ్మైన ఆ లోయ దిగగా దిగగా, ఒకచోట కాస్త చదునైన ప్రదేశం కనబడింది. "పాట వచ్చింది ఇటు కాదేమో" అన్నాడు ఒకతను తన సందేహాన్ని వెలిబుచ్చుతూ. నేను తల అడ్డంగా ఊపుతూ "లేదు యిటే .... నేను విన్నాను" అంటూ ఆ మైదానం కలయచూశాను. ఏమీ కనబడలేదు. నాలో ఆత్రం ఎక్కువయింది. కొంచెం అవతలగా ఉన్న పొదలవైపు వెళ్ళి చూశాను. పది పదిహేను గజాల దూరంలో ఒక చెట్టు మొదట్లో కూర్చున్న ఆకారం నాకేసి చూసింది. నాకళ్ళు రెప్పల్నుండి. వెనక్కి రెండడుగులు వేశాను. ఇంతలో మావాళ్ళు వచ్చి చూశారు. మేమందరం ఒకళ్ళ ముఖా లొకళ్ళం చూసుకున్నాము. దెయ్యమా .... భూతమా .... లేక పిశాచమా .... గుండెలు 'దడదడ' లాడాయి. జడలు కట్టిన జుట్టూ, గుబురుగా పెరిగి, చిక్కగా రేగిన గెడ్డం, చింతనిప్పుల్లాంటి కన్నులూ, చితికిపోయిన దుస్తులతో ఆ వ్యక్తి మమ్మల్ని చూసి, లేచి, మావైపు రాసాగాడు. మేం అనాలోచితంగా వెనక్కి తగ్గాము.

" .... నన్ను చూసి భయపడుతున్నారా !" అన్నాడా వ్యక్తి నవ్వుతూ, మావైపు వస్తూ.

" .... లే .... లే—దు ...." అన్నాను నేను నిలదొక్కుకుని. అతను మా పక్కకు వస్తూ "నా ఎంకి ఏదీ, మీరు చూశారా .... హు .... ఎలా చూస్తారు ...." అని స్వగతంలో నవ్వుకున్నాడు. అతని కళ్ళనుండి ఝల్లున నీరు రాలింది. మిగతా వాళ్ళకి తెలుగు వచ్చినా, తెలుగువాళ్ళు కాకపోవడం వల్ల వారికి 'ఎంకి' సంగతి అవగాహన అవలేదు. బొమ్మల్లా ఉండిపోయారు. నాకు అయోమయంగా తోచింది. ఆంధ్రదేశానికి కొన్ని వందల మైళ్ళ దూరంలో, ఒక కీకారణ్యంలో తెలుగువాడు, ఎంకికోసం పరితపించడం చూసేసరికి అతనలా వెర్రివాడై పోడానికి కారణం తెలుసుకోవాలని నా మనస్సు తహతహలాడింది. మా జట్టును దాటి, అతన్ని సమీపిస్తూ "మీపేరేమిటి ? ఎంకి ఎక్కడ ఉంది" అన్నాను. అతను నాకేసి చూసి భుజాలు ఎగరేస్తూ నవ్వాడు. "నాతో రండి" అంటూ నా చెయ్యి పుచ్చుకుని, ఆవేగంతో నడక కాదు, పరుగు ప్రారంభించాడు. అతని చేతిలో చిక్కిన నా చెయ్యి కోసం అతన్ని అనుసరించాను. నాతోటివాళ్ళు వెనకాల పరుగెత్తసాగారు. మే మిద్దరం రోడ్డుమీద కొచ్చేసరికి నా కళ్ళు గిర్రున తిరిగాయి. శరీరం తూలిపోయింది. నిలదొక్కుకో లేకపోయాను. కళ్ళు చీకట్లు కమ్మాయి. గాలుల హోరుమని మోతలు నా చెవులకు లీలగా వినిపించాయి. .... అంతే .... కళ్ళు తెరిచి చూసేసరికి మంచంమీద ఉన్నాను. గడియారం అది యదార్థం అన్నట్టు అరగంట కొట్టి ఏడున్నర అని ప్రకటించింది. "ఏమైంది" అన్నాను పక్కమీంచి లేవబోతూ. "ఆ ఏమీ లేదు. కళ్ళు తిరిగి పడ్డావు. కారుకింద పడబోయావు. అంతే" అన్నాడు ఒకడు. "అతనేడీ ...." అంటూ నేను దిగ్గున లేచి బైటికి వచ్చాను. గుమ్మం దగ్గర కూర్చుని

శోకసముద్రంలో మునిగిఉన్న అతను నన్ను చూసి చప్పున లేచాడు. కళ్ళు తుడుచుకుంటూ, "బాబూ, బాబూ, నన్ను క్షమించండి. నావల్లే యిది జరిగింది. ఏ జన్మఫలమో, తగినట్టు అనుభవిస్తున్నాను. నాకుమాత్రం ఏ నాగవిద్రో హాల చేతుల్లో కూడా చావు రాసి లేదు. పాపి— చిరాయువు" అంటూ నా చేతులు పట్టుకున్నాడు. ఇంతవరకూ పిచ్చివాడు అనుకున్న మనిషి యిలా మాట్లాడడం నాకు ఆశ్చర్యం కలిగించింది. "ఎబ్బె, మీరు చేసిందేం ఉంది లెండి" అన్నాను.

* * *

భోజనాలు చేశాము. సిగరెట్లు ముట్టించి హాల్లో కూర్చున్నాము. అతని కథ తెలుసుకోమని మావాళ్ళు నన్ను ఉత్సాహపరచారు. నేను కుర్చీ అతని వైపు జరుపుకుని, "ఎంకి అంటే ఎవరు ? పాటల్లోని ఎంకా .... లే ...."

నా మాటలు వింటూనే అతని ముఖం రంగు మారిపోయింది. చేతిలో సిగరెట్టు బలంగా నేల కేసి కొట్టాడు. లేచి నించుంటూ, "నా ఎంకి, నా భార్య— మీకు ఏం తెలుసు ...." అని గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు. నేను యాంత్రికంగా అతన్ని అనుసరించాను. గుమ్మం దాటి అతను వెనక్కి తిరిగి చూశాడు. అతని రూపం చూసి, నా కాళ్ళు తక్కున ఆగిపోయాయి. "వాడితో పిచ్చి బాబూ" అంటూ జవాను నన్ను సమీపించాడు. నేను మౌనంగా నా సీటుకు వచ్చి కూర్చున్నాను.

* * *

మధ్యాహ్నం నిద్ర అయి లేచేసరికి నాలుగు అయ్యింది. స్నానాదులు గావించుకుని మళ్ళీ షికారుకు బయల్దేరాము. వెనకటి ప్రదేశానికి వచ్చాము. మళ్ళీ అదే పాట వినవచ్చింది. నా వళ్ళు ఝల్లుమంది. ఏమయినా అతని చరిత్ర తెలుసుకోవా లనుకున్నాను. కాస్సేపలా తిరిగి వచ్చి భోజనంచేసి కూర్చున్నాము. అతని విషయం ప్రస్తావనకు వచ్చేసరికల్లా కబురు పంపినట్టు వచ్చాడు ఆ మనిషి. వస్తూనే, "నేనూ మీతో ఆనందాన్ని పంచుకోవచ్చా—ఆమాటకొస్తే నా కానందం లేదనుకోండి, కాని ...." అన్నాడు. అతని గొంతులో విషాదం బాహాటంగా స్ఫురించింది. "కూర్చోండి" అన్నాను నేను. అతను కూర్చున్నాడు. జుట్టు వేళ్లతో వెనక్కి తోసుకున్నాడు. నేను గట్టిగా ఊపిరి పీల్చి వదిలాను.

"మీ పేరూ—మీ కథా .... అదే .... మీ కేమీ అభ్యంతరం లేకపోతే .... మాకు చెప్తే వినాలన్న కోర్కె ఉంది .... తప్పయితే క్షమించండి—" అన్నాను నేను ధైర్యం పోగుజేసుకుని. అతను బాధగా తల రేపుకుని కుర్చీలో వెనక్కి వాలాడు. మేము చెవులు రిక్కించుకుని వినడానికి సిద్ధపడ్డాము. అతను అలాగే ఉండి ప్రారంభించాడు.

".... అవి .... అవును .... అవి రెండవ ప్రపంచ యుద్ధం రోజులు. ఈ సుందరమైన ప్రదేశం.... నాగాప్రాంతం ఆనాడు కళకళలాడుతూ ఉండేది. ప్రకృతిమాత తన అభిమానాన్నంతా యీ చోట చూపుతోందా అనేలా ఉండేది. మహా పర్వతాలన్నీ తొలిచి, రోడ్లు వేశారు. రెండు కొండలను

# ఆశాజీవి

కలుపుతూ వంతెన కట్టారు. ఆ చివరనుంచి, యీ చివరకు మిలిటరీ సప్లయికి వేలాది ట్రక్కులు గయ్ గయ్ మంటూ ఆ వంతెనమీద అనుక్షణమూ తిరుగుతూ ఉండేవి. ఆ ట్రక్కుల కంపెనీలు రోడ్డు పొడుగునా గుడారాలు వేసుకుని, నివాస స్థలాలు ఏర్పరచుకున్నాయి. అలాంటి వాట్లల్లో ఒకటి, యిక్కడికి రెండు మైళ్ల దూరంలో ఉన్న 'మ్రావ' అనే గ్రామానికి ఎదురుగా గుడారం వేసుకొని ఉండేది. అందులోనే ఓ శాఖకు నేను ఇంఛార్జిని. నన్ను "బిపి" అనేవారు ఆ రోజుల్లో.... నేను నా డ్యూటీ నిర్వహించుకుంటూ తీరిక సమయాల్లో ప్రకృతిమాతను తనివితీరా చూసుకుంటూ కాలం గడిపేవాణ్ణి. ఇలా కొన్నాళ్ళు సాగింది.

"నీవు రోజూ గుడికి వెళ్లి ప్రమోషన్ రావాలని ప్రార్థన చేస్తున్నావటగా?" అంటూ గద్దించాడు హెడ్‌గుమాస్తా తన క్రింద పనిచేస్తున్న గుమాస్తాను.

గుమాస్తా చేతులు నలుపుకుంటూ నుంచున్నాడు. "ఇహ మీదట జాగ్రత్తగా మసులుకో! నా కంటే పై ఉద్యోగం రావాలని ఎవరూ అనుకో కూడదు తెలిసిందా!" అని హెచ్చరించి హెడ్‌గుమాస్తా అతణ్ణి పంపి వేశాడు.

ఎస్. నాగేశ్వరరావు (మద్రాసు)

...... అది ఒకనాటి రాత్రి .... చలి చాలా విపరీతంగా వీస్తోంది. చంద్రుడు చెట్లచాటు, కొండల చాటూ అయి, ఆ ప్రాంతానికి తన పూర్తి వెలుగు యివ్వలేకపోతున్నాడు. ఆనాడు క్వార్టర్ గార్డు డ్యూటీ నా వంతు .... నేను మేలుకునే ఏదో చదువుకుంటున్నాను. పారావాళ్ళు హెచ్చరించుకుంటున్నారు. పన్నెండు గంట లయ్యింది .... నాకు కొంచెం నిద్ర రావటంవల్ల, లేచి గుడారం బయటికి వచ్చి పచార్లు ప్రారంభించాను. నా చూపు ప్రకృతి సౌందర్యంమీద పడింది. చెట్లనూ, చామలనూ వెన్నెలలో చూస్తూ కొంత ముందుకు నడిచాను. పక్కన పొద కదలింది. గిరుక్కున తిరిగి చూశాను. పొద చాటున ఒక ఆకారం చప్పున కదలింది. శత్రుభయం ఆ ప్రాంతాల్లో ఎక్కువ లేకపోయినా, ఏమో .... నా గుండె ఝల్లుమంది. దాంతో మొండి ధైర్యం ప్రవేశించింది. గమ్మున

ఆ ఆకారాన్ని వెంబడించాను. అలా కొంతదూరం వెళ్ళి ఆ ఆకారం ఆగిపోయింది. నేను వెళ్ళి గమ్మున చెయ్యి లంకించుకొని "ఎవరు నువ్వు" అంటూ నావైపు తిప్పుకున్నాను .... ఆ ఆకారం యిటు తిరిగి నాకేసి చూసింది. నేను ఆశ్చర్యపోయాను. ఆమె .... ఒక స్త్రీ. "నేను ఊహించిన ఆకారం వేరు ..... "ఎవరు నువ్వు" అన్నాను నేను తేరుకుని. ఆమె నవ్వి తల వంచుకుంది. "నీపేరు ఏమిటి" అన్నాను నేనామె చెయ్యి వదలకుండానే. "ఎంకి" అందామె నా చేయి విడిపించుకుని, నరికి పడేసిన ఓ చెట్టు మొదలు మీద కూర్చుంటూ. "అటు ఎందుకొచ్చావు." అన్నాను నేను. ఆమె తల వంచుకుని ముసి ముసి నవ్వులు నవ్వింది.

"ఏమో! నాకు తెలీదు. నిన్ను చూడాలనుండి వచ్చాను" అంది మెత్తగా.

నా బుర్ర బొంగర మయ్యింది. "నన్ను చూడ్డ మేమిటి ?" అన్నాను నేను. ఆమె మాట్లాడలేదు. "అసలు నన్ను ఎరుగుదువా" అన్నాను. ఆమె తల ఊపుతూ "నువ్వీ ఊరొచ్చినాడు మా గూడెంవైపు వచ్చావు. ఆనాడు చూశా .... రోజూ చూస్తున్నా. యివాళ కానరాలే—అందుకే వొచ్చా" అంది. నాకు తెలియకుండానే నాలో ఆనందం ప్రవేశించింది. "నన్ను చూడ్డం ఎందుకూ ?" అన్నాను ఆమె దగ్గరగా వెళ్ళి నించుంటూ.

"నాకు తెలీదు—నీకే తెలుసు" అంటూ ఆమె లేచి నించుంది ...." ఇలా మా ప్రేమ ఆరంభమయ్యింది. ఆమె అమాయకత్వానికి నేను పరవశుణ్ణయ్యాను. రోజూ ఆమె, నేనూ అర్ధరాత్రి కలుసుకుని, తెలతెలవారుతుండగా విడిపోయేవాళ్లం. ఒకనాడు నేను ఆమె తలవి గురించి అడిగాను. యీ ప్రాంతాల్లోవాళ్ళు పెళ్లయ్యేదాకా జుట్టు పెంచరట. కారణం విన్నాక నాకు ఆమెను వివాహమాడి, అనతికాలంలోనే చక్కని జుట్టు కలిగి ఉంటే ఎలా ఉంటుందో చూడాలన్న కోర్కె కలిగింది. మరి కొన్నాళ్ళు సాగింది. ఎంకిని పట్టపగలు చూడాలన్న కోర్కె కలిగింది నాలో—ఆ రాత్రి ఆ ముక్క ఆమెతో చెప్పాను. మర్నాడు యిద్దరం కలుసుకొన్నాము. నా కళ్ళు జిగేలుమన్నాయి. చక్కగా అలంకరించుకుని, కుందనపు బొమ్మలా నించుంది ఎంకి. ఆనందపరవశంలో ఆమెను నా కౌగిలిలోకి తీసుకున్నాను. కాస్సేపయ్యాక 'పొలం కెళ్ళుతున్నానని చెప్పొచ్చా— మా పొలం చూడ రావూ" అంది. "ఓ" అంటూ బయలుదేరేను. దారి పొడుగునా, కేరింతలతో, పొలం చేరాము. వచ్చి జొన్నకంకిని నా చేతికిచ్చి "తినూ" అంది. "బాబో—వచ్చినా" అన్నాను. ఎంకి పగలబడి నవ్వింది. నేను ఆమె యిచ్చిన కండెలు తిన్నాను. తర్వాత ఎవరి దారిన వాళ్లం వెళ్లిపోయాము. ఇలాగే మరి కొన్నాళ్ళు సాగింది. ఆవేళ రాత్రి రోజూ కన్నా చక్కగా ముస్తాబయి వచ్చింది. "ఏం విశేష మివాళ" అన్నాను నేను. ఆమె నవ్వుతూ నా చేతుల వేళ్ళు విరుస్తూ "మరి నాకు పెళ్లి" అంది. నా నెత్తిన పిడుగు పడినట్లయ్యింది. "ఏం .... మరి పెళ్లికొడు కెవలో

గుర్తొచ్చింది. నా కళ్లవెంట నీరు ధారాపాతంగా కురిసింది. జొన్న కంకెల్ని విసిరి పారేసి, ఊళ్లోకి పరుగెత్తాను. అంతలో నాకో సందేహం వచ్చింది. తీరా ఊళ్లోకి వెళితే మళ్ళీ శత్రువులు పట్టుకుంటే—నా ఎంకిని చూడగలనా, అన్న సందేహం నన్ను పీడించింది. ఆ ప్రయత్నం విరమించుకుని, మెల్లిగా వెనక్కి వెళ్లి ఓ కొండ ఎక్కి కూర్చున్నాను. వేలకొద్దీ తుపాకులు .... ఫిరంగులు .... వాటి మోతలూ విన్పిస్తున్నాయి. మద్రా గ్రామం అంతా భీభత్సమయి నా కంటికి కనుపించసాగింది. ఇదివరకు మా క్యాంపులున్నచోట్ల అవి లేవు. అసలు అలాటి గుడారాలు నాకు కనిపించలేదు. ఒక్క వారం రోజుల్లో జరిగిన మార్పు నన్ను ఆశ్చర్యపరచింది. ఇంతకీ గెలుపు బ్రిటిష్‌వాళ్లదా, లేక జపానువాళ్లదా ? అన్న సంశయం నన్ను పీడించింది. బ్రిటిష్‌వాళ్లు జయిస్తే బాగుణ్ణు అనుకుని మనస్సులో దేవుణ్ణి ప్రార్థించుకున్నాను. రాత్రి చీకటి పడేవరకూ అలా, పోరాటం భయంకరంగా జరుగుతూనే ఉంది. కొండలూ, లోయలూ ఉత్సాహాలతో ఆ భీభత్సాన్ని తమలో ప్రతిధ్వనింప చేసుకుంటున్నాయి.

క్రమేణా శబ్దాలు తగ్గి, చివరికి నిశ్శబ్దంలో చేరాయి. బాగా చీకటి పడ్డాక, కొండదిగి ఊరి వైపు నడక ప్రారంభించాను. దారి పొడుగునా భీభత్సమయిన చావులకు గురైన మానవ శరీరాలు. వాటిని తప్పించుకుంటూ, నడిచే ధైర్యంలేక, పడుకుని పాకుతూ అలా కొంత దూరం జరిగాను. ఇంతలో కొందరు సిపాయిలు మాట్లాడుకుంటూ నావైపు రావడం చూసి, శవాల మధ్యలో మరో శవంలా పడుకున్నాను. వాళ్లు నామీంచి దాటి వెళ్లిపోయారు. నేను లేచి, చుట్టుపక్కల చూసి ఓ పిస్టలు ఏరుకుని మళ్లీ నా ప్రయాణం సాగించాను. అలా మరికొంతసేపు పాకి, పాకి చివరికి ఎంకి యిల్లు గుర్తుపట్టాను. ఆ యిల్లు యిల్లులా లేదు. అంతా కూలిపోయి, నేలబారుగా ఉంది. లోపలకు దూరి మారుమూలలన్నీ వెతికాను. ఓమూలనుంచి 'బిపీ' అన్న సన్నటి కేక విన వచ్చింది. గమ్మున అటు చూశాను. ఎంకి ! శబ్దం చేయకుండా నన్ను రమ్మని సౌంజ్ఞ చేసింది. నేను వంగి ఆ చూరు లోపలకు వెళ్లాను. నన్ను పెనవేసుకుని ఎంకి మౌనంగా కన్నీరు కారుస్తూ వాళ్ల నాన్నని, నా వైనం చెప్పనందున శత్రువులు చంపేశారని చెప్పింది. ఇద్దరం ఒకళ్ల నొకళ్లం ఓదార్చుకున్నాము. నాకు అనుకున్న పని నెరవేరడంవల్ల అణగిన ఆకలి విజృంభించింది. ఆకలి వేస్తోందని చెప్పాను. ఎంకి ఏవేవో తెచ్చిపెట్టింది. అన్నీ తినేశాను. హమ్మయ్య అనుకున్నాను. ఇక కర్తవ్యం ఏవిటి అనుకున్నాను. నాకు నవ్వు వచ్చింది. కర్తవ్యం ఏవుంటుంది ? ఏవీ లేదు. ఇంతలో బూట్ల టకటకలు వినిపించాయి. మే మిద్దరం భయంతో ఒకళ్ల నొకళ్లం పెనవేసుకుపోయాము. అన్ని యిళ్లూ సోదా ప్రారంభించిన సిపాయిలు మా యింటికి కూడా వచ్చారు. ఇల్లంతా వెతికి, చివరికి వెళ్లిపోతూండగా, ఓ సిపాయి కనుక్కున్నాడు. రివ్వున నన్ను రెక్క పుచ్చుకుని బయటికి లాగాడు. ఎంకిని కూడా బయటికి లాగేడు. నన్ను చూసి గుర్తుపట్టారు వాళ్లు. వెంటనే నా రెక్కలు విరిచి వెనక్కి కట్టేశారు. ఎంకి ఘొల్లుమంది. దాని చెంప చెళ్లుమంది. అంతే నేను కళ్లు మూసుకున్నాను. నన్ను ఏవేవో అడిగారు. నేను చెప్పలేదు. అంతే. అంతే. నా నెత్తిమీద పిడుగులాటి దెబ్బ కొట్టారు. నా కళ్లు గిర్రున తిరిగాయి. ఎంకి ఏడుపు వినిపించింది. అంతే. నేను కింద పడిపోయాను.

కళ్లు విప్పి చూసేసరికి నేను ఒక చెట్టుకి కట్టబడి ఉన్నాను. చుట్టూ ఎవ్వరూ లేరు. ఒళ్లంతా సూదులతో గుచ్చినట్టు బాధ ప్రారంభించింది. గతరాత్రి సంఘటన గుర్తు వచ్చింది. ఎంకి ! నా ఎంకి ఏమయ్యిందో, అనే తలపు వచ్చేసరికి నాకు కోపం పెట్రేగిపోయింది. వెయ్యి ఏనుగుల బలంతో పెనుగులాడాను. ఫలితం శూన్యం

"కీర్తి, అనేది నిజంగా చిత్రమయినది ! నేనింకా అనామకుడిగానే ఉన్నప్పుడు మా ఊళ్లోవాళ్లు నన్ను చూసినప్పుడల్లా అనేవారు: చూడు వెధవ వెడుతున్నాడు, అని ఇప్పుడయితే; చూడు ఆ వెధవ నాగరాజు వెడుతున్నాడు, అంటారు." అన్నాడు ఒక పెద్ద నటుడు.

బి. ఆర్. పి. (మద్రాసు)

అయ్యింది. ఇంతలో వాళ్లు నా ఎంకిని బరబరా లాక్కుని రావడం చూశాను. నా నోటికి వచ్చినట్లు వాళ్లని తిట్టాను. వాళ్లు వికటాట్టహాసాలు చేసి నా ఎదుట ఎంకిని చంపేస్తామని రహస్యాలు చెప్పమనీ బెదిరించారు. వాళ్లు శత్రువులు. చెప్పినా, చెప్పకపోయినా ఎలాగా చంపక మానరు. అలాంటప్పుడు చెప్పకుండా చావటమే మంచిదని నిశ్చయించుకున్నాను. నన్ను చావగొట్టడం ప్రారంభించారు. దెబ్బ దెబ్బకీ ఎంకి ఏడుపు ప్రారంభించింది. అలా నన్ను స్పృహ పోయేదాకా కొట్టి ఆనక మళ్లీ రాత్రి వస్తాం అని అరుస్తూ ఎంకిని లాక్కుపోయారు. వృథా శ్రమతో నేను కొంచెం సేపు పెనుగులాడి, కిక్కురు మనకుండా వూరుకున్నాను. ఉన్నట్టుండి మళ్లీ తుపాకి మోతలూ మిషన్‌గన్ శబ్దాలూ ప్రారంభమై భూమ్యాకాశాలు దద్దరిల్లడం ప్రారంభించాయి. ఇంతలో ఈ అవాంతరం ఏమిటని నేను విస్తుపోయాను. ఆ శబ్దాలు రాత్రి అయినా ఆగలేదు. అలా తెలతెలవారుతుండగా, తగ్గాయి. మరికొంతసేపటిలో నేనున్నవైపు బూట్ల శబ్దాలు వినపడ్డాయి. మళ్లా నన్ను బాధించడానికి వస్తున్నారని తలచి కళ్లు మూసుకున్నాను. శబ్దాలు నా పక్కకి వచ్చి ఆగిపోయాయి. ఒక చెయ్యి నా భుజంమీద పడింది. నా ఒళ్లు భయంతో ముడుచుకుపోయింది.

"కట్లు విప్పండి" అన్న కంఠం వినిపించింది.

నేను గమ్మున కళ్లు తెరిచి చూశాను. 'భయ్యా' అంటూ మా ఆర్మీవాడు నన్ను కౌగిలించుకున్నాడు. నాకు ప్రాణం లేచివచ్చింది. కట్లు విప్పారు. "భాయ్ ! మనమే గెలిచాం, మద్రా గ్రామంలో ఉన్న జపాను వాళ్లని నరికి పాతేశాం" అంటూ వాళ్లు కేరింతలు కొట్టారు. నేను వాళ్లకి నా కృతజ్ఞత చెప్పుకొని, నా ఎంకి కోసం వెతకడం ప్రారంభించాను. ప్రతి శవాన్నీ, ప్రతి యింటినీ, ప్రతి గుట్టనీ ఆ రోజంతా వెదికాను. ఎంకి గానీ, ఎంకి శవం గానీ నాకు కనపడలేదు. ఆ రాత్రి అణగిన నా దుఃఖం పొంగి వచ్చింది. తల బాదుకుని వలవలా ఏడ్చాను. నా ఎంకిని దేవుడు నాకు యిచ్చి, మళ్లీ తీసుకుపోయాడు. లేదు— నా ఎంకి—చావలేదు. నా ఎంకి చచ్చిపుంటే శవం అయినా కనపడేది. లేదు—చావలేదు. బ్రతికే ఉంది. నేనంటే దానికి పంచప్రాణాలూ, నాకోసం వస్తుంది" అంటూ అతను వలవలా ఏడవ సాగాడు.

మే వందరం అప్పటికి స్వస్థితికి వచ్చాం. మాకు తెలియకుండా కారిన కన్నీరు తుడుచుకున్నాం. నేను లేచి, అతని భుజంమీద చెయ్యి వేసి "అయ్యా—చనిపోయినవాళ్లు తిరిగి రాడానికి యిది పురాణకాలం కాదు. పాపం ! మీ ఎంకిని వాళ్లు..."

అంతే. నా చంప ఛెళ్లుమనిపించి, అతను బిగ్గరగా ఏడుస్తూ పరిగెట్టాడు. 'ఆ' అంటూ మా వాళ్లు లేచి నించున్నారు. నేను చెంప తడుముకుని, చిన్నగా నవ్వి "అతను తన ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించిన ఎంకిని, చనిపోయిందనడం నాది తప్పు గదా" అన్నాను. మావాళ్లు అలాగే నిలుచుండిపోయారు.

అతని కథ మననం చేసుకుంటూ మేము నిద్రకు ఉపక్రమించాము. తెలతెలవారుతుండగా లేచిన నాకు అంతకుముందే లేచిన మా జట్టు ఓమాట అంది.

"అతను చనిపోయాడు !"

"ఎవరు ? అతనే ? ఎలా చచ్చిపోయాడు" అంటూ నేను వెర్రి కేకలు పెట్టాను.

"రాత్రి లారీక్రింద పడి చనిపోయాడట ! చూడ్డానికి వెళ్దాం వస్తావా" అన్నారు.

"పదండి" అన్నాను నేను.

అందరం బయల్దేరి అతనున్న చోటికి చేరాము. నా కళ్లు చెమ్మగిల్లి అంతతో ఆగక కన్నీరు గిర్రున తిరిగి అతని వక్షస్థలంమీద పడింది.

"ఈ కథ మనకి చెప్పడం కోసమే యితను యిన్నాళ్లు జీవించాడు గామోలు" అన్నాడు మాలో ఒకడు. నేను కళ్లు తుడుచుకుని అతని నిశ్చల ప్రేమకి జోహార్లర్పించాను. ★